
## ఎమ్మార్వో కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులు నీల్



జుక్కల్, బతుకమ్మ :జుక్కల్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎటువంటి దరఖాస్తులు రాలేదని ఎమ్మార్వో మారుతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. గత రెండు మూడు వారాల నుండి మండలంలోని గ్రామస్తులు ఫిర్యాదులు చేయడం లేదని అన్నారు. సోమవారం ప్రజావాణికి డిప్యూటీ తహసిల్దార్ హేమలత, గిరిధర రామ్ పటేల్ , ఎంఎ డీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రాము, మండల వ్యవసాయ అధికారిని మహేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నయుం, ఈజీఎస్ ఏపీవో తులసి రామ్, మండల విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ విజయ్ ప్రకాష్, హౌసింగ్ ఏఈ ఉమేష్, ఐకెపి సిసి అంజయ్య , తదితరుల శాఖలో అధికారులు హాజరయ్యారు.

## పోలీసు ప్రజావాణిలో 42 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ క్రైం, బతుకుమ్మ : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 42 ఫిర్యాదు లను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన సీపీ వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ వెల్లడించారు.

## బస్వాపూర్‌లో ఈత వనం దగ్ధం



భిక్కనూరు, బతుకమ్మ : భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలోని ఈతవనం సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు ఈత చెట్లు దగ్ధమైనట్లు గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు గౌడ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ ప్రమాదంలో ఆరు ఎకరాల్లోని దాదాపు రెండు వేలకు పై ఈత మొక్కలు దగ్ధమైనట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు

## గీత పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్‌కు సన్మానం

నిజాంబాద్ సిటీ, బతుకమ్మ:గీతా పారిశ్రామిక సహకార సంఘం రాష్ట్ర చైర్మెన్ చంద్రశేఖర్ గౌడ్ కి ఘనంగా సన్మానించిన పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి.సోమవారం గీతా పారిశ్రామిక సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ గా నియమితులైన మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ కి కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించి హార్థిక హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృపాల్ సింగ్ సోడి మాట్లాడుతూ మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీ. అనంత్ కుమార్, అర్గుల్ నరసయ్య, రవి గౌడ్, నరేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపి అర్వింద్‌ను కలిసిన ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ ఫోరం

### ప్రగతి భవన్ ఎస్‌బిఐ ఎదుట ఉద్యోగుల నిరసన







నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ ఫోరం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సోమవారం ప్రగతి భవన్ ఎస్ బి ఐ ఎదుట మధ్యహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సోమవారం కలిశారు. జిల్లా కేంద్రంలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఎంపీ ని కలిసి, తమ సమస్యలు, డిమాండ్లపై మెమోరాండం అందజేశారు. బ్యాంకు ఉద్యోగులు ఉద్యోగ భద్రత, పెన్షన్ హక్కులు, బ్యాంకుల ప్రైవేటీకరణ, సిబ్బంది కొరత, పెరుగుతున్న పనిభారం వంటి అంశాలపై ఎంపీతో సుదీర్ఘంగా చర్చించారు. నూతన పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్) ఉద్యోగుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతోందని పేర్కొంటూ పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలి అని కోరారు. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాలు ఉపసంహరించుకుని ప్రజా రంగ బ్యాంకులను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు, ఆరోగ్య భద్రత పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, గురునాథ్, శ్రీనివాస్, సునంద, ప్రమోద్, సుధాకర్, సుప్రీం, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### యూత్‌కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణా ఇంచార్జి రోష్నీ జైస్వాల

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వ పాలన బాగుంది ..ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలనుయూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అని యూత్ కాంగ్రెస్ జాతీయసెక్రటరీ తెలంగాణా ఇంచార్జి రోష్నీ జైస్వాల్పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా యూత్కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ అధ్యక్షతన జిల్లాకాంగ్రెస్ భవన్ లో సోమవారం జరిగింది...కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్కాంగ్రెస్ జాతీయ సెక్రటరీ,తెలంగాణా ఇంచార్జి రోష్నిజైస్వాల్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా రోష్నీ జైస్వాల్, విపుల్ గౌడ్ ల మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేస్తే గ్రామ,మండల,అసెంబ్లీ కమిటీలకుఆశావహుల పేర్లు ప్రతిస్పందించాలి అని అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో




పార్టీనిబలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి రాణి రాథోడ్,జిల్లా ఉపాధ్యక్షులు అద్నాన్,జనరల్ సెక్రటరీ ఆదిత్య పాటిల్,మాజీ కార్పొరేటర్ గడుగు రోహిత్,అసెంబ్లీ అధ్యక్షుడు కార్తీక్




యాదవ్,మహేందర్, బైండ్ల ప్రశాంత్,మెయిన్ యూనిస్, నాయకులు ముబాసిర్,దినేష్, మతీన్, షోయబ్, గైని కిరణ్,యగ్నేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఎల్లారెడ్డిలో భారీ వర్షం బీభత్సం


- విరిగిపడ్డ చెట్లు
- విద్యుత్ అంతరాయం.
- తడిసిన ధాన్యం రాశులు



ఎల్లారెడ్డి, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల చెట్లు??చెట్ల కొమ్మలు విరిగిపడగా.. కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన ధాన్యం రాశులు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ ఈదురుగాలుల ధాటికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు ఎగిరిపోవడంతో వర్షపు నీరు నేరుగా ధాన్యంపై పడింది. చేతికందిన పంట నీటిపాలవడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారిపై భారీ చెట్లు??కొమ్మలు రోడ్డుపై పడిపోవడంతో కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో రహదారిపై వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుపై పడిన చెట్లు??కొమ్మలను వెంటనే తొలగించి ట్రాఫిక్‌ను



పూర్తిగా పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని గండి మాసానిపేట్ గ్రామంలో ఈదురుగాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు



విజ్ఞప్తి చేస్తున్నారు. పలుచోట్ల రేకుల షెడ్లు కూడా ధ్వంసమయ్యాయి. మరోవైపు మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మరింత నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

